## అండగా ఉంటా.. అధైర్యపడొద్దు

• మాజీ మంత్రి లక్ష్మారెడ్డి



దామోదర్‌ను పరామర్శిస్తున్న మాజీ మంత్రి లక్ష్మారెడ్డి

జడ్చర్ల, జనవరి 6 : బీఆర్‌ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులకు అండగా ఉంటానని, ఎవరు కూడా అధైర్యపడొద్దని మాజీ మంత్రి లక్ష్మారెడ్డి అన్నారు. జడ్చర్ల నియోజకవర్గంలోని నవాబ్‌పేట మండలం దేపల్లి గ్రామ ఉపసర్పంచ్ యశోద భర్త దామోదర్ పురుగుల మందు తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడు. ఆరు నెలల కిందట దేపల్లి గ్రామంలో ఉప సర్పంచ్ అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మించారు. అందుకు సంబంధించిన అధికారులు బిల్లులు ఆపడంతో మనస్తాపం చెందిన దామోదర్ శుక్రవారం రాత్రి పురుగుల మందుతాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. దీంతో అతడిని జడ్చర్లలోని ప్రభుత్వ ఏరియా దవాఖానలో చేర్పించి వైద్యం అందిస్తున్నారు. విషయం తెలుసుకున్న జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి దవాఖానకు వెళ్లి దామోదర్‌ను పరామర్శించారు. ఆత్మహత్యకు పాల్పడిన ఘటనకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాజీమంత్రి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ చేసిన పనులకు బిల్లులు రాకపోవడంతో ఎవరు కూడా ఆత్మహత్యలకు పాల్పడవద్దని సూచించారు.

### విగ్రహ ప్రతిష్ఠ వేడుకలో..

మిడ్జిల్, జనవరి 6 : మండలంలోని వెలుగొమ్ముల గ్రామంలోని లక్ష్మీచెన్నకేశవ స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న నూతన విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వేదపండితుల వేదస్వరాలతో విగ్రహ ప్రతిష్ఠ కోసం నిర్వహిస్తున్న పూజలో మాజీ మంత్రి లక్ష్మారెడ్డి పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయంలో లక్ష్మీచెన్నకేశవ స్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ శనివారం వైభవోపేతంగా నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్‌చైర్మన్ యాదయ్య, సర్పంచుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రణిల్‌చందర్, సర్పంచులు ప్రభాకర్‌రెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి, యాదయ్య, రామకృష్ణారెడ్డి, నవాబ్‌పేట జెడ్పీటీసీ రవిదర్‌రెడ్డి, ముడా మాజీ డైరెక్టర్ ఇంతియాజ్, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు రఘునాథరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు పాండు, నాయకులు సదా బాల్‌రెడ్డి, శ్రీని వాస్‌గౌడ్, జంగారెడ్డి, రఘుపతి రెడ్డి పాల్గొన్నారు.

### మాజీ ఎమ్మెల్యే ఆలకు పరామర్శ

భూత్పూర్, జనవరి 6 : మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సోదరుడు ఆల శశివర్ధన్ రెడ్డి గత గురువారం గుండెపోటుతో మరణించారు. విషయం తెలిసిన మాజీ ఎమ్మెల్యే సీతమ్మ శనివారం అన్నాసాగర్ గ్రామానికి వచ్చి మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డిని, తల్లి వరలక్ష్మిని, భార్య శ్రీలతను పరామర్శించారు, ధైర్యంగా ఉండాలని ఆమె సూచించారు.

### మాజీ సర్పంచ్‌కు ఘన నివాళి

మూసాపేట, జనవరి 6 : మండలంలోని జానంపేట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బండ రాంరెడ్డి(85) మృతదేహానికి శనివారం మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట సింగిల్‌విండో చైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి, టీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు లక్ష్మీనర్సింహా యాదవ్, శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదం బాధాకరం

బాలానగర్, జనవరి 6: మండల కేంద్రంలో శుక్రవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదం చాలా బాధాకరమని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ వెంకటాచారి అన్నారు. మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. బాధిత కుటుంబాలను ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి పరామర్శించారని, ప్రభుత్వం నుంచి సహాయం అందించాలని కోరుతున్నామన్నారు. గతంలో జడ్చర్ల మండలం కొత్తపల్లి లో జరిగిన సంఘటనలో ప్రస్తుత ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి బాధితులకు రూ. 25 లక్షల నష్ట పరిహారాన్ని అందించాలని డిమాండ్ చేశారని, మాకు ఉన్న సమాచారం మాజీ మంత్రి లక్ష్మారెడ్డి ప్రభుత్వం తరపున రూ. 13 లక్షలను ఇప్పించడం జరిగిందని గుర్తు చేశారు. కానీ మండల కేంద్రంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి బాధితులను పరామర్శించి రూ. 50 వేల ఆర్థిక సాయం అందించి, ప్రభుత్వం తరపున ఎటువంటి హామీ ఇవ్వకుండా అక్కడ నుంచి వెళ్లిపోవడం చాలా బాధాకరమని అన్నారు. ఈ రోజు ఏదైతే స్థానిక ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి డిమాండ్ చేశారో, ఈ రోజు బీఆర్‌ఎస్ పార్టీ పక్షాన ప్రస్తుత ఎమ్మెల్యే వెంటనే బాధితకు రూ. 25 లక్షల ఆర్థిక సాయాన్ని ప్రభుత్వం తరపున అందించాలని కోరుతున్నామని అన్నారు. ఈ సమావేశంలో బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గుండేడ్ చెన్నారెడ్డి, నాయకులు శ్రీనివాసులు, శివ, ఆచారి,సుధాకర్, శ్రీనివాస్‌యాదవ్, తదితరులు ఉన్నారు.

**LOST DOCUMENT**

My client BANGARU RAVI TEJA S/o MAHADEV R/o, Mahabubnagar has lost His original link document No. 5587/ 2010, while traveling to go Hyderabad from Yenugunda at RTC New Bus Stand on 05-01-2024. If someone finds please inform me on my address, finders will be rewarded.

MD. SHUJATH ALI (18350)
ADVOCATE
H.No.5-226/C, Bhavani Nagar,
Jadcherla, Mahabubnagar,
Cell: 9703232541.

### ముగిసిన అంత్యక్రియలు

రాజాపూర్, జనవరి 6 : బాలానగర్ మండల కేంద్రంలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మండలంలోని బీబీనగర్‌తండా పంచాయతీలోని లోక్యానాయక్ తండాకు చెందిన పీ.పన్ని, ఆమె మనుమరాలు బన్ని మృతి చెందిన విషయం విధితమే. శనివారం జడ్చర్ల దవాఖానలో పోస్టుమార్టం అనంతరంలో క్యానాయక్ తండాలో కుటుంబ సభ్యుల రోధనల మధ్య అంత్యక్రియలు నిర్వహించారు. మృతుల కుటుంబాలకు మండల ప్రజాప్రతినిధులు సంఘీభా వం ప్రకటించారు. జెడ్పీటీసీ మోహన్‌నాయక్ మాట్లాడుతూ మృతుల కుటుంబాలను ప్రభుత్వం అదుకోని ఒకోక్కరికీ రూ.10లక్షల సాయం అందించాలని కోరారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**లీజుకు ఇవ్వబడును**

★ఎదిర, యేనుగొండ 60 ఫీట్ రోడ్డుపై NALA అనుమతి పొందిన 2 ఎకరాల భూమి కమర్షియల్ లీజుకు ఇవ్వబడును, సంప్రదించండి: Cont: 9182290131
NT-MBNR

**WANTED**

★ప్రముఖ MK హాస్పిటల్, న్యూటౌన్, మహబూబ్‌నగర్ నందు రిసెప్షన్ నిస్ట్, ఫార్మసిస్ట్, హౌస్ కీపింగ్, నర్సింగ్ స్టాఫ్, మరియు సూపర్‌వైజర్ కావలెను. Cell: 8328035779, 9311080108
NT-MBNR

**EMI PLOTS**

★EMI Plots in Jadcherla MUDA Approved Layout. గజం: 8,000/- రూ.లకే, 100 పడకల ప్రభుత్వ హాస్పిటల్‌కి అతి చేరువలో, నెలసరి వాయిదా పద్ధతిలో 10,000/- రూ.లకే ప్లాట్లు పొందవచ్చు. స్పాట్ రిజి॥. 7780483434.
NT-314492

**PLOT FOR SALE**

★మహబూబ్‌నగర్ to నాగర్‌కర్నూల్ హైవే ఫేసింగ్ 300 ఎకరాల డిటిసిపి అప్రూవల్ లేఔట్‌లో 99 నెలల EMI ఫెసిలిటీ కలదు. Marketing Executives కావలెను. Cont: 9133399095
NT-320376

**WANTED**

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9640400073/9160900024.
NT-319407-All

**OWN BUSINESS OFFER**



★18-28 సం॥ల యువతీ యువకులకు Rs. 49,000/- ల స్వల్ప పెట్టుబడిలోనే లోకల్ ఫ్రాంచైజీతో పర్మినెంట్ బిజినెస్ ఆదాయం. మల్టీసర్వీసెస్+ట్రైనింగ్+డైలీ సపోర్ట్ @ 15 సం॥ల నమ్మకమైన సర్టిఫైడ్ సంస్థ W.W.I-Hyd. Ph: 9908743603.
NT-2580-All

**ప్రకటన**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/- Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

# ముగిసిన ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ



మహబూబ్‌నగర్ టౌన్ : ఆన్‌లైన్ ప్రక్రియను పరిశీలిస్తున్న అధికారులు

మహబూబ్‌నగర్ టౌన్, జనవరి 6 : ప్రజాపాలన దరఖాస్తుల ఆన్‌లైన్ పక్రియ ప్రారంభమైంది. శనివారం మమబూబ్‌నగర్ మున్సిపాలిటీలో దరఖాస్తుల ఆన్‌లైన్ పక్రియను స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ శివేంద్రప్రతాప్, సీడీఎంఏ జాయింట్ డైరక్టర్ శ్రీధర్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి దరఖాస్తును పరిశీలించి తప్పులు లేకుండా వివరాలు నమోదు చేయాలని సూచించారు. దాదాపు 55వేలకు పైగా దరఖాస్తులు వచ్చాయి. మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

### జడ్చర్లలో..

జడ్చర్లటౌన్, జనవరి 6 : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ఆరు గ్యారెంటీల పథకాల కోసం దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం శనివారంతో ముగిసింది. మున్సిపాలిటీలోని 12వ వార్డులో స్థానిక అంబేద్కర్‌భవన్, అనురాగిణి ఆశ్రమం వద్ద ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహించగా అదనపు కలెక్టర్ మోహన్‌రావు సందర్శించారు. ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ వివరాలను గురించి మున్సిపల్ కమిషనర్ మహమూద్‌షేక్‌ను అడిగి తెలుసుకున్నారు.

### బాలానగర్‌లో..

బాలానగర్, జనవరి 6 : మండలంలోని అన్ని గ్రామాల నుంచి ప్రజాపాలనలో మొత్తం 3,617 దరఖాస్తులు వచ్చినట్లు తాసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.

### కౌకుంట్లలో..

దేవరకద్ర రూరల్(కౌకుంట్ల), జనవరి 6 : కౌకుంట్ల మండలంలో మొత్తం 5,697 దరఖాస్తులు, చిన్నచింతకుంట మండలంలో 11,743, రేషన్ కార్డుల కోసం 1,513 దరఖాస్తులు వచ్చినట్లు ఆయా మండలాల తాసీల్దార్లు కృష్ణయ్య, ఎల్లయ్య తెలిపారు.

### రాజాపూర్‌లో..

రాజాపూర్, జనవరి 6 : ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని పలుగుతండా 233, ఈద్గాన్‌పల్లి 572 ప్రజాపాలన దరఖాస్తులు స్వీకరించినట్లు తాసీల్దార్ విద్యాసాగర్‌రెడ్డి, ఎంపీడీవో లక్ష్మీదేవి తెలిపారు. మొత్తం మండలంలోని 24 గ్రామాల్లో 10,411 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు.

### భూత్పూర్‌లో..

భూత్పూర్, జనవరి 6 : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని శనివారం 10వ వార్డులో మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ పరిశీలించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు సత్యనారాయణ, రాములు, సురేశ్‌గౌడ్ పాల్గొన్నారు.

### మూసాపేటలో..

మూసాపేట, జనవరి 6 : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ శనివారంతో ముగిసింది. మూసాపేట మండలంలోని 15 గ్రామ పంచాయతీల నుంచి మొత్తం 10,451 దరఖాస్తు వచ్చినట్లు తాసీల్దార్ బ్రహ్మంగౌడ్ తెలిపారు.

### నారాయణపేటలో..

నారాయణపేట, జనవరి 6 : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీల పథకానికి ఎనిమిది రోజుల్లో మొత్తం 2లక్షల 16వేల దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు.

## సైన్స్‌పై మక్కువ పెంచాలి

పాలమూరు, జనవరి 6 : సైన్స్ ప్రయోగాలకు జిల్లా నిలయంగా మారాలని డీఈవో రవీందర్ అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో మహీంద్రా సైన్స్ అకాడమీ డ్రీమ్ ఫోర్స్ ఫౌండేషన్ సహకారంతో శనివారం బయోలాజికల్, ఫిజికల్ సైన్స్ టీచర్ల ఎక్స్‌పరిమెంట్ ట్రైనింగ్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యాయుడు విద్యార్థులను సైన్స్ ప్రయోగాలు చేసేలా ప్రోత్సహించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాస్, డ్రీమ్ ఫోర్స్ ఫౌండేషన్ ప్రతినిధి శ్రీధర్, టెక్ మహీంద్ర ప్రతినిధులు పాల్గొన్నారు.

## బిల్లులు ఆపడం పద్ధతికాదు

జడ్చర్ల, జనవరి 6 : గ్రామాల్లో సర్పంచులు, ఉపసర్పంచులు అభివృద్ధి పనులు చేస్తే అధికారులు ఆ పనులకు సంబంధించిన బిల్లులను ఆపడం మంచిపద్ధతి కాదని సర్పంచుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రణిల్‌చందర్ అన్నారు. నవాబ్‌పేట మండలం దేపల్లి గ్రామానికి చెందిన ఉపసర్పంచ్ భర్త దామోదర్ ఆత్మహత్యకు పాల్పడి జడ్చర్లలోని ఏరియా దవాఖానలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకుని సర్పంచుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రణిల్‌చందర్ ఆధ్వర్యంలో నియోజకవర్గ సర్పంచులు, ఉపసర్పంచులు దామోదర్‌ను పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రణిల్ చందర్ మాట్లాడుతూ దేపల్లి గ్రామంలో ఉపసర్పంచ్ ఆరునెలల కిందట దాదాపు రూ.3లక్షలతో అండర్ డ్రైనేజీ నిర్మాణ పనులు చేశారని, అందుకు సంబంధించిన బిల్లులు చేయాలని ఏఈ రాములు చుట్టూ ఎన్నిసార్లు తిరిగినా బిల్లు చేయలేదని దీంతో దామోదర్ పురుగుల మందుతాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారన్నారు. ప్రభుత్వాలు మారినంత మాత్రానా గ్రామ పంచాయతీ నిధులను రికార్డు కాకుండా ఆపడం మంచి పద్ధతి కాదన్నారు. బిల్లులు రాకుండా చేయడం ఓ దుర్మార్గమైన చర్య అని దీనిని రాష్ట్ర సర్పంచుల సంఘం తరపున ఖండిస్తున్నామన్నారు. ప్రజాపాలనలో ఉన్న ఏఈలను, డీఈలను రిలీవ్ చేసి గ్రామాల్లో జరిగిన పనులను రికార్డు చేయాల్సిందిగా డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సర్పంచులు రామకృష్ణారెడ్డి, యాదయ్య, ప్రభాకర్‌రెడ్డి, లత, శ్రీనివాస్‌రెడ్డి, జెడ్పీటీసీ రవీందర్‌రెడ్డి, అబ్దుల్లా, గోపాల్ పాల్గొన్నారు.

## ఆటోడ్రైవర్ మృతికి సంతాపం

ఊట్కూర్, జనవరి 6 : జడ్చర్ల జాతీయ రహదారిపై శనివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో మండలంలోని నిడుగుర్తి గ్రామానికి చెందిన ఆటోడ్రైవర్ శంకర్(30) మృతిచెందాడు. బాధిత కుటుంబాన్ని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, సర్పంచ్ యశోదమ్మ పరామర్శించారు.

## నష్టపరిహారం చెల్లించాలి

నారాయణపేట, జనవరి 6 : జిల్లాలో నిర్మాణమవుతున్న భారత్‌మాల జాతీయ రహదారి రోడ్డు నిర్మాణ భూ బాధితులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి కొండన్న తెలిపారు.

# మున్సిపల్ చైర్మన్‌పై అవిశ్వాసానికి వినతి



కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న కౌన్సిలర్లు

మహబూబ్‌నగర్ టౌన్, జనవరి 6 : మహబూబ్‌నగర్ మున్సిపల్ చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాలని కోరుతూ కౌన్సిలర్ ఆనంద్‌కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో పలువురు కౌన్సిలర్లు కలెక్టర్ రవినాయక్‌ను కలసి వినతిపత్రం అందజేశారు. శనివారం 32మంది కౌన్సిలర్లతో కలిసి కాంగ్రెస్ నాయకులు సమావేశమై కలెక్టరేట్‌కు బయలుదేరి వెళ్లారు. బీఆర్‌ఎస్ కౌన్సిలర్లు 20 మంది, కాంగ్రెస్ 5, ఎంఐఎం 4, బీజేపీ ముగ్గురి మద్దతుతో చైర్మన్ పదవి చేజిక్కించుకునేందుకు పూర్తిస్థాయి మద్దతు కాంగ్రెస్ పార్టీ కూడగట్టుకున్నది. 32మంది కౌన్సిలర్ల సంతకాలతో కూడిన పత్రాన్ని కలెక్టర్‌కు సమర్పించారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పలువురు బీఆర్‌ఎస్ కౌన్సిలర్లు కాంగ్రెస్‌లో చేరిన సంగతి తెలిసిందే. అయితే మున్సిపాలిటీ పాలకవర్గానికి ఈ నెలతో నాలుగేండ్లు పూర్తికానున్నాయి. చట్టం ప్రకారం నాలుగేండ్ల తర్వాత మున్సిపల్ చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టి అధికార కాంగ్రెస్ పార్టీ చైర్మన్ పదవిని కైవసం చేసుకునేందుకు ఇప్పటికే రంగం సిద్ధం చేసుకున్నది. బీఆర్‌ఎస్ నుంచి పెద్ద సంఖ్యలో 20 మందిని తమ వైపు తిప్పుకోవడంలో కాంగ్రెస్ పార్టీ సఫలమైంది. అధికారం మారడంతో కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పలు మున్సిపాలిటీలను కైవసం చేసుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నది.

## గంజాయి పట్టివేత

మద్దూర్ (కొత్తపల్లి), జనవరి 6 : టాస్క్‌ఫోర్స్, రెవెన్యూ అధికారుల దాడుల్లో గంజాయి పట్టుకున్న ఘటన కొత్తపల్లి మండలంలో చోటుచేసుకున్నది. పోలీసుల కథనం ప్రకారం.. కొత్తపల్లికి చెందిన మున్నూరు నర్సిములు వ్యవసాయ పొలంలో సాగు చేసిన మిరప తోటలో గంజాయి మొక్కలను పెంచుతున్నట్లు సమాచారం మేరకు దాడులు నిర్వహించి కేజీ 315 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకొని నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. ఈ దాడుల్లో కొత్తపల్లి తాసీల్దార్ అనిల్‌కుమార్, కోస్గి సీఐ జనార్ధన్, మద్దూర్ ఎస్సై సురేశ్ ఉన్నారు.

### మహబూబ్‌నగర్‌లో..

మహబూబ్‌నగర్ మెట్టుగడ్డ, జనవరి 6 : పట్టణంలోని న్యూమోతినగర్‌కు చెందిన ఖాజాపాషతో 50గ్రాముల గంజాయిని గుర్తించినట్లు మహబూబ్‌నగర్ ఎక్సైజ్ సీఐ వీరారెడ్డి శనివారం తెలిపారు. గంజాయి ప్యాకెట్లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి నిందితుడిని రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు.

## రిమాండ్‌కు తరలింపు

మక్తల్ టౌన్, జనవరి 6 : గంజాయి సరాఫరా చేస్తున్నట్లు సమాచారం తెలుసుకున్న పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకొని గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు సీఐ రాంలాల్, ఎస్సై పర్వతాలు తెలిపారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని గుడిగండ్ల సమీపంలో జాతీయ రహదారి పక్కన ప్రబిన నాయక్ అనే వ్యక్తి గంజాయి సరఫరా చేస్తున్నాడన్న సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించి 420 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసి నిందితుడిని రిమాండ్‌కు పంపించినట్లు తెలిపారు.

## యువకుడు అదృశ్యం

మహ్మదాబాద్, జనవరి 6 : జిరాక్స్ షాపు సామగ్రి తీసుకెళ్లడానికి వెళ్లిన ఓ యువకుడు అదృశ్యమైన ఘటన మండలంలోని శేక్‌పల్లిలో చోటుచేసుకున్నది. ఎస్సై సురేశ్ తెలిపిన కథనం ప్రకారం శేక్‌పల్లికి చెందిన కాట్రావత్ మహేశ్ దేశాయిపల్లి గేట్‌లో జిరాక్స్ సెంటర్ నిర్వహిస్తున్నాడు. డిసెంబర్ 31న ఉదయం 11గంటలకు జిరాక్స్ సామగ్రి కోసం హైదరాబాద్ వెళ్తానని చెప్పి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు ఎక్కడ వెతికినా ఆచూకీ తెలియకపోవడంతో మహేశ్ తల్లి పున్నిబాయి పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య

నవాబ్‌పేట, జనవరి 6 : ఉరేసుకొని ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలో చోటు చేసుకున్నది. ఏఎస్సై ఆనంద్ కథనం మేరకు మండలంలోని రుద్రారం గ్రామానికి చెందిన ఇప్ప యాదయ్య(46) తన భార్యాపిల్లలతో గొడవ పడి తీవ్ర మనస్తాపానికి గురై శుక్రవారం రాత్రి వ్యవసాయ పొలానికి వెళ్లి అక్కడ చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి తల్లి అంజమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై తెలిపారు.

## బీఆర్‌ఎస్ పార్టీ అండగా ఉంటుంది

మూసాపేట(అడ్డాకుల), జనవరి 6 : ప్రతి కార్యకర్తకు బీఆర్‌ఎస్ పార్టీ అండగా ఉంటుందని ఆ పార్టీ మండలాధ్యక్షుడు తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండలంలోని కందూరు గ్రామానికి చెందిన మహేశ్ యాదవ్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించాడు. అతను బీఆర్‌ఎస్ పార్టీ సభ్యత్వం పొంది ఉండడంతో పార్టీ తరపున వారి కుటుంబానికి రూ.2లక్షలు మంజూరుకాగా ఆ చెక్కును శనివారం కందూరులో మృతుని తల్లి సుగుణమ్మకు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీకాంత్, రమేశ్‌గౌడ్, నాయకులు ఉన్నారు.

# ఇంటింటికీ అయోధ్య అక్షింతలు పంపిణీ



నారాయణపేట : అక్షింతలు పంపిణీ చేస్తున్న సభ్యులు

మక్తల్ అర్బన్, జనవరి 6 : దైవకార్యక్రమంలో పాల్గొనడం పూర్వజన్మ సుకృతమని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. శనివారం మక్తల్ మున్సిపాలిటీలోని 14వ వార్డులో హిందూ ధార్మిక సంఘాల ఆధ్వర్యంలో అయోధ్య రాముడి అంక్షింతలు ఇంటింటికీ తిరిగి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సనాతన ధర్మాన్ని కాపాడే బాధ్యత ప్రతి హిందువుపై ఉందన్నారు. అన్ని మతాలకు సమప్రాధాన్యతను కల్పిస్తూ నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్ లక్ష్మి, స్వామి, వెంకటేశ్, శ్రీనివాస్, శ్యామ్, హన్మంతు, ఆంజనేయులు, గోవర్ధన్, రమేశ్ పాల్గొన్నారు.

### మరికల్‌లో..

మరికల్, జనవరి 6 : అయోధ్యలోని శ్రీరామ మందిర ప్రారంభోత్సవం సందర్భంగా ప్రతి ఇంటికీ ఆయోధ్య నుంచి తెచ్చిన అక్షింతలను శనివారం మండల కేంద్రంలో విశ్వహిందూ పరిషత్, భజరగ్‌దళ్ ఆధ్వర్యంలో పం పిణీ చేశారు. రాయచూర్ రోడ్డు పక్కన పడమటి ఆంజనేయ స్వామి ఆలయంలో అక్షింతలకు అర్చకుడు వెంకటేశ్వరశర్మ ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ గోవర్ధన్, నాయకులు కృష్ణయ్య, రాజేశ్, కృష్ణ య్య, ముకుంద్‌రెడ్డి, కార్తీక్, రాములు పాల్గొన్నారు.

### ధన్వాడలో..

ధన్వాడ మండలం కంసాన్‌పల్లిలో శనివారం అయోధ్య నుంచి తీసుకొచ్చిన అక్షింతలకు ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో విజయ్‌కుమార్, వెంకటయ్య, రమేశ్, హన్మంతు, రాములు, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

### అడ్డాకులలో..

మూసాపేట(అడ్డాకుల), జనవరి 6 : అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలను శనివారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆ అక్షింతలను గ్రామంలోని ఇంటింటికీ పంపిణీ చేశారు. కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

### దేవరకద్రలో..

దేవరకద్ర, జనవరి 6 : మండలంలోని పెద్ద గోప్లాపూర్‌లో శనివారం అయోధ్య రాముడి అక్షింతలకు గ్రామంలోని ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఊరేగింపు నిర్వహించి ఇంటింటికీ పంపిణీ చేశారు. కార్యక్రమంలో విశ్వహిందు పరిషత్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

### నారాయణపేటలో..

నారాయణపేట, జనవరి 6 : పట్టణంలోని వివిధ వార్డుల్లో శనివారం అయోధ్య రాములవారి అక్షింతలను వీహెచ్‌పీ సభ్యులు, భక్తులు ఇంటింటికీ పంపిణీ చేశారు.

### బాలానగర్‌లో..

బాలానగర్, జనవరి 6 : అయోధ్య రామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు నుంచి వచ్చిన అక్షింతలను శనివారం మండలంలోని గౌతాపూర్‌లో గ్రామపెద్దలు, యువకుల ఆధ్వర్యంలో ఇంటింటికీ పంపిణీ చేశారు. కార్యక్రమంలో సుధాకర్‌రెడ్డి, బాలరాజ్, శ్రీకాంత్, వెంకట్‌రెడ్డి, రమేశ్ పాల్గొన్నారు.

### నర్వలో..

నర్వ, జనవరి 6 : మండల కేంద్రంలోని ఉమా మహేశ్వర స్వామి ఆలయం నుంచి అయోధ్య అక్షింతలతో శ్రీరామ నామ సంకీర్తనలతో రాములవారి కరపత్రాలను ప్రతి ఇంటికీ పంపిణీ చేశారు.

### కౌకుంట్లలో..

దేవరకద్ర రూరల్(కౌకుంట్ల), జనవరి 6 : కౌకుంట్ల మండల కేంద్రంలో శనివారం అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలను రామ భక్తులు, గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో గ్రామంలో ఊరేగింపు నిర్వహించి ప్రతి ఇంటికీ పంపిణీ చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

## మెరుగైన వైద్య సేవలు అందించాలి

నారాయణపేట టౌన్, జనవరి 6 : వైద్యులు, వైద్య సిబ్బంది సమయపాలన పాటించి దవాఖానకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ శ్రీహర్ష సూచించారు. శనివారం పట్టణంలోని కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ దవాఖానల్లో పరిశుభ్రతను పాటించాలన్నారు. స్టాఫ్ నర్సుల పనితీరు మరింత మెరుగుపరచుకోవాలని సూచించారు. సమావేశంలో జిల్లా దవాఖాన సూపరింటెండెంట్ రంజిత్‌కుమార్, ఆర్ఎంవో పావని పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతా ప్రమాణాలు పాటించాలి

నారాయణపేట, జనవరి 6 : పొగమంచు కారణంగా ట్రాఫిక్ ప్రమాదాలు జరుగుతున్న కారణంగా వాహనదారులు భద్రతా చర్యలు పాటించాలని ఎస్పీ యోగేశ్ గౌతమ్ శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. రోడ్డుపై మంచు ఎక్కువగా ఉన్న సమయంలో లో బీమ్ లైట్‌లో, నెమ్మదిగా వాహనాలను నడపాలన్నారు. ఇండికేటర్లు, ఫాగ్‌లైట్లు, హజర్డ్ లైట్లను ఉపయోగించాలన్నారు. వాహన అద్దాలు, విండోలు స్పష్టంగా కనిపించేలా చూసుకోవాలని, వాహనంలో హీటర్‌ను ఆన్ చేయాలని, వాహనాలను ఓవర్ టేక్ చేయరాదన్నారు.

## కలెక్టర్‌కు వినతి

బాలానగర్, జనవరి 6 : మండల కేంద్రంలో ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని కలెక్టర్ రవినాయక్‌కు జెడ్పీటీసీ జర్పుల కల్యాణి శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మాట్లాడుతూ శుక్రవారం మండల కేంద్రంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలను ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని కోరారు. తక్షణమే ఇంకముందు ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకుడు లక్ష్మణ్‌నాయక్ ఉన్నారు.

## గురుకులలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

నారాయణపేట, జనవరి 6 : 2024–25 విద్యా సంవత్సరానికి గురుకుల పాఠశాలలో 5వ తరగతిలో ప్రవేశాల కోసం 4వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఈనెల 20వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ జిల్లా సమన్వయకర్త దేవసేన శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 11వ తేదీన ఉంటుందని, ఆసక్తి గల విద్యార్థులు రూ.100 రుసుం చెల్లించి www.tswreis.ac.in లేదా www.tgcel.cgg.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

## వివరాలు నమోదు చేసుకోవాలి

నారాయణపేట టౌన్, జనవరి 6 : జిల్లాలో ఉండి చేనేత వృత్తిపై ఆధారపడిన వారు రాష్ట్ర ప్రభుత్వం అందించే వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలను పొందేందుకు టీ తెలంగాణ మొబైల్ యాప్‌లో ఈనెల 15వ తేదీలోగా వివరాలు నమోదు చేసుకోవాలని చేనేత జౌళి శాఖ సహా య సంచాలకుడు బాబు శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. ఏవైనా సందేహాలు ఉంటే చేనేత జౌళి శాఖ కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

## చెరువును చేపల పెంపకానికి కేటాయించాలి

ధన్వాడ, జనవరి 6 : మండలంలోని మంత్రోనిపల్లి చెరువును చేపల పెం పకానికి కేటాయించాలని సర్పంచ్ శాంతమ్మ గ్రామస్తులతో కలిసి శనివారం కలెక్టర్ శ్రీహర్ష, తాసీల్దార్ సింధూజకు వినతి పత్రం అందజేశారు. కొందరు ఇటీవల తమ పట్టా భూమి అని చెరువులో బోరు వేశారన్నారు. ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని మత్స్యకారులను ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఉపసర్పం చ్ చెన్నయ్య, గ్రామస్తులు వెంకటస్వామి పాల్గొన్నారు.

## మహిళల రక్షణ కోసమే షీ టీమ్

మద్దూర్ (కొత్తపల్లి), జనవరి 6 : మహిళల హక్కులు, రక్షణకు షీ టీమ్ పని చేస్తుందని ఏఎస్సై శ్రీదేవి అన్నారు. శనివారం మద్దూర్ మండలం రేణివట్ల ప్రభుత్వ పాఠశాలలో షీ టీమ్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు, విద్యార్థినులను ఎవరైనా వేధింపులకు గురిచేసినా, ర్యాగింగ్ చేసినా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. వేధిస్తే షీ టీమ్, పోలీస్ హెల్ప్‌లైన్ నెంబర్ 8712670398 లేదా డయల్ 100కు ఫోన్ చేయాలన్నారు. బాల్యవివాహాలు, గుడ్‌టచ్ బ్యాడ్‌టచ్, డయల్ 100పై అవగాహన కల్పించారు.

## మతోన్మాద శక్తులను పారదోలుదాం

మహబూబ్‌నగర్ టౌన్, జనవరి 6 : రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాద ఫాసిస్టు శక్తులకు వ్యతిరేకంగా ముస్లింలు, బీసీలు, ఎస్సీ, ఎస్టీ, ఆదివాసీలు, క్రైస్తవులు ఇతర సెక్యూలర్ వాదులందరూ ఏకం కావాల్సిన అవసరం ఉందని యునైటెడ్ ముస్లిం అడ్వయిజరీ ఫోరం ప్రతినిధులు కోరారు. శనివారం జిల్లా కేంద్రంలోని సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. మన దేశం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యం కలదని, దేశ ఐక్యతను దెబ్బతీసేందుకు కొనిశక్తులు కుట్రలు చేస్తున్నాయన్నారు. సమావేశంలో ఫోరం కన్వీనర్ గులాంగౌస్, కోకన్వీనర్లు ఖాలెద్‌నవీద్, హాజీ సలీం, మీర్‌షోయబ్‌అలీ, షేక్‌సిరాజుద్దీన్, మహ్మద్‌ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

## వేంకటేశ్వర స్వామి ఆలయంలో పల్లకీసేవ

కృష్ణ, జనవరి 6 : మండలంలోని గుడెబల్లూర్ స్వయంభూ లక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం స్వామివారికి పల్లకీ సేవ కార్యక్రమంతోపాటు ఆలయ అర్చకుడు వెంకోబచారి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

## రోడ్డు మధ్యన నిలిచిన రోలర్

మహ్మదాబాద్, జనవరి 3 : మహబుబ్‌నగర్ నుంచి తాండూర్ రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా ఇరుకైన వంతెన మధ్యలో రోడ్డు రోలర్ ఇంజన్‌లో లోపం కారణంగా నిలిచిపోయింది. దీంతో ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. వాహనాలు ఇరువైపుపులా కిలోమీటర్ మేర నిలిచిపోయాయి. సమాచారం తెలుసుకున్న ఎస్సై సురేశ్ సిబ్బందితో వచ్చి వాహనాలను ఒక్కొక్కటిగా పంపించి ట్రాఫిక్ క్లియర్ చేశారు.

## విద్యార్థులకు రక్తపరీక్షలు

జడ్చర్లటౌన్, జనవరి 6 : మండలంలోని కోడుగల్ జెడ్పీ హైస్కూల్‌లో వైద్యశాఖ ఆధ్వర్యంలో శనివారం విద్యార్థులకు రక్తపరీక్షలు నిర్వహించినట్లు పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాస్ తెలిపారు. రక్తగ్రూపులకు సంబంధించి విద్యార్థులకు అవగాహన కల్పించమన్నారు. అదే విధంగా విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత, సంపూర్ణ ఆరోగ్యం కోసం తీసుకోవాల్సిన చర్యలను గురించి గంగాపూర్ పీహెచ్‌సీ వైద్యుడు శివకాంత్ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది శ్రీధర్‌రెడ్డి, కరుణ, ఆరోగ్యకార్యకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ నియంత్రణపై కళాజాత ప్రదర్శన

జడ్చర్లటౌన్, జనవరి 6 : జిల్లా ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆధ్వర్యంలో వెన్నెల కల్చరల్ అకాడమీ కళాబృందం శనివారం జడ్చర్లలోని పలు ప్రాంతాల్లో ఎయిడ్స్ నియంత్రణపై కళాజాత ప్రదర్శన నిర్వహించారు. ఎయిడ్స్ వ్యాధి ఏ విధంగా సోకుతుందన్న విషయాలపై అవగాహన కల్పిస్తూ ఎయిడ్స్ నియంత్రణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను గురించి ఆటపాటల రూపంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఎయిడ్స్‌పై అనుమానాలుంటే 1097 టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని తెలిపారు. కావేరమ్మపేట, నేతాజీకూడలి, పాతబస్టాండ్ ప్రాంతాల్లో కళాజాత ప్రదర్శనలతో ప్రజలకు అవగాహన కల్పించారు.

## భీంపల్లి శ్రీకాంత్‌కు సన్మానం

పాలమూరు, జనవరి 6 : దోమకొండ సంస్థానం ఆధ్వర్యంలో 'తెలుగు సాహిత్య అభ్యున్నతికి తెలంగాణ సంస్థానాల సేవ' అనే అంశంపై నిర్వహించిన సాహిత్య సదస్సులో జిల్లాకు చెందిన ప్రముఖ పరిశోధకుడు భీంపల్లి శ్రీకాంత్ పాల్గొన్నారు. లోకాయపల్లి సంస్థానం సాహిత్యసేవ అనే అంశంపై పత్రసమర్పణ చేశారు. ఈ సంస్థానంలో వెలసిన పండితుల గురించి ప్రసంగించారు. ఈ సందర్భంగా దోమకొండ సంస్థాన పరిశోధకుడు అనిల్ కామినేని తదితరులు భీంపల్లి శ్రీకాంత్‌ను సన్మానించారు.